విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 10, జులై - 2024 | 8 పేజీలు

ఉచిత ఇసుక విధానం - భవన కార్మికుల విజయం

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ఎన్నికల ప్రచారంలో భవన కార్మికులకు ఉచితంగా పంపిణీ చేసే వాగ్దానాన్ని నిలబెట్టుకొనినందుకు కడప నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆదేశాలనుసారం మంగళవారంకడప నగరం 45 డివిజన్ తారక రామ్ నగర్‌లోని భవన కార్మికులతో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి 45 వ డివిజన్ ఇంచార్జ్ వికాస్ హరికృష్ణ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి భవన కార్మికులతో కలిసి పాలాభిషేకం చేసి, సంతోషంగా స్వీట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరములు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కార్మిక రంగం కుదేలు అయిందని, కార్మికులు జీవనోపాధి కోల్పోయి పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లారని, వైసీపీ నాయకులకు ఇసుక ఒక ఆదాయ వనరుగా చేసుకొని కోట్ల రూపాయలు దండుకున్నారని,తెలిపారు. ఉచిత ఇసుక విధానం వల్ల రాష్ట్రంలో రూపొందు కొన్ని కార్మికులందరూ కూడా జీవనోపాధి పొందుతారని తెలిపారు. ఉచిత ఇసుక విధానం కార్మికులందరూ కూడా సంతోషాన్ని వ్యక్తపరుస్తూ నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జెస్, పవన్, ప్రతాప్, శ్రీను,అనిల్,ఉదయ్ హర్ష మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్

విశాలాంధ్ర-రాజంపేట: అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగళవారం రాజంపేట మండలం, అరుంధతి వాడలో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అంగన్వాడీ కేంద్రంలోని సూపర్వైజర్‌ను, ఉద్యోగులను వివిధ విషయాలపై ప్రశ్నించారు. 13 మంది పిల్లలకు గాను ముగ్గురు పిల్లలు మాత్రమే ఉండడం, మధ్యాహ్నం 12 అయినప్పటికీ భోజనాన్ని తయారు చేయక పోవడం, రిజిస్టర్ లను సవ్యంగా నిర్వహించకపోవడం పట్ల అంగన్వాడి ఉద్యోగుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయకపోవడం పట్ల ఆమెపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై సూపర్వైజర్ కు మరియు అంగన్వాడి కేంద్రంలో పనిచేసే ఉద్యోగులకు షోకాజు నోటీసులు జారీ చేశారు. త్వరలో ఇదే అంగన్వాడీ కేంద్రానికి మళ్ళీ వస్తానని, పూర్తిస్థాయిలో అంగన్వాడీ కేంద్రం నిర్వహించబడాలని ఆదేశించారు. అనంతరం, ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఈ విషయంపై ప్రస్తావిస్తూ ఆర్డిఓ, తాసిల్దార్లు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు, రాజంపేట తాసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

మేము బటన్‌లు నొక్కం... రైతులకు మేలు చేస్తాం

ఉమ్మడి కడప జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మాది రైతు ప్రభుత్వమని గత ప్రభుత్వం మాదిరిగా బటన్‌లు నొక్కకుండా ఇచ్చిన హామీలన్ని అమలు చేసి రైతులకు మేలు చేస్తామని రాష్ట్ర రవాణ, యువజన, క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నార్ను. ఉమ్మడి కడప జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఇన్ ఛార్జ్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఏ.శారద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖలో జరిగిన సమీక్షలో పలువురు సభ్యులు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నా రైతుభరోసా నిధులు అందడం లేదని, రైతులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. రైతుల సమస్యలపై చర్చించి ఆదుకోవాలని కోరారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి సమాధానం ఇస్తూ రైతులకు న్యాయం చేస్తామన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రజల్లో మంచి ప్రభుత్వం అనిపించుకునేలా వ్యవహరిస్తామన్నారు. టిడిపి ప్రజా పక్షపాతి ప్రభుత్వమని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాన్నారు. గత ప్రభుత్వాలు మాదిరిగా దాడులు చేసే సంస్కృతి కాదన్నారు. ఉమ్మడి కడప జిల్లాలోని సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెలుతామన్నారు. ఉమ్మడి జిల్లాలో యంగ్ అండ్ డైనమిక్ కలెక్టర్లను నియమించడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్ట మొదటిగా డి.ఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల పొట్ట కొట్టిందన్నారు. స్మగ్లర్లను యాంటీ సోషల్ ఎలిమెంట్స్ ను ప్రోత్సహించే ప్రసక్తే లేదన్నారు. ఎన్నికల హామీలలో ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఇచ్చిన విధంగా జిల్లాలో పెండింగ్ లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ప్రజలకు మేలు జరిగే ఏ పథకాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు. అలాగే ఇన్సూరెన్స్‌కు సంబంధించి నిధులు మంజూరు కాలేదని, వెంటనే మంజూరు చేయించాలని వేంపల్లె జడ్.పి.టి.సి సభ్యులు రవి కుమార్ రెడ్డి కోరారు. ఉద్యానవన రైతులకు అండగా నిలబడి హార్టికల్చర్ హబ్ గా ఉమ్మడి కడప జిల్లాను మారుస్తామన్నారు. గత ప్రభుత్వంలో రైతులు ఆశించిన మేరకు న్యాయం జరగలేదని, తమ ప్రభుత్వంలో అలా కాకుండా రైతు సమస్యలన్నింటి పై దృష్టి పెట్టి పరిష్కరిస్తామన్నారు.

గత ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేసిన విత్తనాలు,

ఎరువులు, పురుగు మందులు అందించిన విధానం పై పూర్తిగా సమీక్షిస్తామన్నారు. అనంతరం పార్లమెంట్ సభ్యుడు వై.ఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ పులివెందులలో అరటి సాగును ప్రోత్సహించడానికి రూ.23 కోట్లతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ కోల్ట్ స్టోరేజ్‌కు యూజర్ ఏజెన్సీగుర్తించి రైతులకు ఎప్పటిలోగా అందుబాటులోకి తెస్తారని అధికారులను ప్రశ్నించారు. వీలైనంత తొందరలోనే కోల్డ్ స్టోరేజీ ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని సంబధిత అధికారి హామీ ఇచ్చారు. పలువురు జడ్.పి.టి.సి సభ్యులు మాట్లాడుతూ రైతు భరోసా క్రింద పెండింగ్ లో వున్న నిధులను ఈ ప్రభుత్వం మంజూరు చేయాలని సభ దృష్టికి తేగా, నిధులు మంజూరు చేస్తామని మంత్రి రాంప్రసాద్ హామీ ఇచ్చారు. 2019 ఫిబ్రవరి తర్వాత భూములు కొనుగోలు చేసిన వారికి కూడ పి.ఎం కిసాన్ పథకం అమలు చేయాలని కమలాపురం ఎమ్మెల్యే పి నరసింహారెడ్డి కోరారు. మంత్రి సమాధానం ఇస్తూ అధికారుల దృష్టికి తీసుకెలుతామన్నారు.

ఉచిత ఇసుక పంపిణీ లోప భూయిష్టంగా వుందని వై.సి.పి చింతకొమ్మదిన్నె జడ్.పి.టి.సి సభ్యులు నరేన్ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఉచితం అంటూ ప్రచారం చేసుకుంటూ అనేక రకాలుగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఇది సబబు కాదన్నారు. ఈ విధానాన్ని సమీక్షించాలన్నారు. తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పులివెందులలో నిర్మించిన జగనన్న కాలనీలో అవినీతి, అక్రమాలు చోటు చేసుకొన్నాయని, వీటి పై విచారించేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని

2

కాడెద్దులు కరువాయే- యంత్రాల సేద్యం భారమాయే

ఆధునిక వ్యవసాయంలో నేటి రైతు పరిస్థితి..!

విశాలాంధ్ర-పులివెందుల: సాంకేతిక పరిజ్ఞానంలో కొత్త పుంతలు తొక్కుతున్న క్రమంలో కాడెద్దులు కరువయ్యాయి యంత్రాల సేద్యం బరువవుతోంది. వ్యవసాయంలో నేటి రైతు పరిస్థితి ఇది. వ్యవసాయం అనగానే మనకు గుర్తొచ్చేది ఎద్దులు, బండ్లు, పరికరాలు.కానీ యాంత్రిక జీవనం సాగిస్తున్న సగటు రైతు ఇవన్నీ పక్కన పెట్టాడు. ఏ గ్రామంలో చూసినా వ్యవసాయానికి యంత్రాలనే ఉపయోగిస్తున్నారు. కాడెద్దులు దొరకడం గగనం అవుతోంది. రూ. 70వేల నుంచి లక్ష రూపాయలు వెచ్చిస్తే గాని కాడెద్దులు దొరకవు. పైగా గ్రాసం కొరత తీవ్ర స్థాయిలో ఉండడంతో వీటిని పోషించాలంటే రైతుకు సాధ్యం కాలేదు. అదేవిధంగా గ్రాసం కోసం సాగించే వంటలు కూడా చాలా అరుదుగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పశుగ్రాసం కోసం ఉపయోగపడే వేరుశెనగ వంటి పంటలకు రైతులు స్వస్తి పలికారు. విపరీతమైన ఖర్చు రావడం, చేతికందిన దిగుబడికి సరైన గిట్టుబాటు ధర లభించకపోవడం ఇత్యాది కారణంగా గ్రాసం కోసం వినియోగించే పంటలకు దూరమవుతున్నట్లు రైతులు వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తే నాగలిబట్టి సేద్యం చేసే రైతు ఎక్కడా కనిపించడం లేదు. పంట నూర్పిడి కోసం వివిధ రకాల యంత్రాలు అందుబాటులోకి రావడంతో పొలంగట్లపైనే దిగుబడి పొందడం, విక్రయించడం జరుగుతోంది. దీంతో గ్రాసం సమస్య ఎదురవుతోంది. ఈ పరిస్థితులలో ఎద్దులను పెంచి పోషించాలంటే సగటు

2

ప్రత్యేక హోదా సాధనకై అఖిలపక్షం ఏర్పాటు చేయండి

విభజన చట్టంలోని బకాయిలను కేంద్రం చెల్లించాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య

విశాలాంధ్ర-మదనపల్లి : గడచిన ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల ఊబిలోకి మునిగిపోయిందని రూ.12 లక్షల కోట్లు అప్పు భారం ప్రజలపై పడిందని, ప్రత్యేక హోదాను వదులుకోవడం రాష్ట్రానికి నష్టమని రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న విధంగా బకాయిలను చెల్లించాల్సిన అవసరం కేంద్రంపై ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య తెలిపారు. మదనపల్లి స్థానిక ఎస్టీయు కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం సాంబశివ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రతినెల పెన్షన్‌లో జీతాలు ఇచ్చేందుకు అప్పులు చేయవలసిందేనని వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల

2

యంత్రాల సేద్యం భారమాయే

(మొదటి పేజీ తరువాయి)

రైతుకు ఎంతో కష్టం ఎదురవుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో కాడెద్దులకు బదులుగా యంత్రాలను ఉపయోగిస్తున్నట్లు రైతులు వెల్లడించారు. యంత్రాల సేద్యం కూడా రైతుకు భారమవుతోంది. డీజిల్ ధరలు విపరీతంగా పెరగడంతో వాటిని ఉపయోగించు కోవడానికి రైతులు వ్యయప్రయాసాలు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులలో సామాన్య రైతులు యంత్రాల సేద్యం ఉపయోగిం చాలంటే బాడుగలు చెల్లించలేక అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. అదుగులు, మరో వైపు వ్యవసాయ కూలీల ఖర్చులు, సస్య రక్షణ చర్యలు, ఎరువుల ధరలు కలిపి ఖర్చు తడిసి మోపెడంతవుతుంది. ప్రభుత్వాలు కూడా సరైన ప్రోత్సాహం అందించకపోవడంతో వ్యవసా యం భారం అవుతుందని సామాన్య రైతులు అభిప్రాయపడు తున్నారు. కాడెద్దుల వ్యవసాయం పునర్దర్శనం కావాలంటే పశు సంపద పెరగాలి. అలాగే పశువుల పోషించడానికి ఉపయోగపడే వేరుశనగ, జొన్న, కొర్ర తదితర పంటలను సాగు చేయాల్సిన అవసరం ఉంది. ఇలాంటి పంటలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అదేవిధంగా వీటికి సంబంధించి ప్రభుత్వం కూడా వెసులుబాటు కల్పించాల్సిన అవసరం కూడా ఉంది. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి దీర్ఘ కాలిక రుణాలు, లేదా వడ్డీ లేని రుణాలు అందిస్తే రైతుకు ఉపశమనం కలుగుతుందని మేధా వులు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా అధికార యంత్రాంగం స్పందించాలని ఆశిద్దాం.

రైతులకు మేలు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కోరడంతో అందుకు స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ ఆదేశాల మేరకు విచారణ చేపట్టేందుకు కమిటీలు వేసి విచారిస్తామన్నారు. రాజోలి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని తెదేపా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కోరారు. అందుకు స్పందించిన మంత్రి ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణాల పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని, రిజర్వాయర్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కమలా పురం, మైదుకూరు, బద్వేలు, రాజంపేట, ఎమ్మెల్యేలు పి చైతన్యరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, డాక్టర్ దాసరి సుధ, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ జి గణేష్ కుమార్ , సిఇఓ సుధాకర్ రెడ్డి, పులువురు జడ్.పి.టి.సి, ఎం.పి. పిలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని, నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలను జిల్లా కలెక్టర్, అధికారులు సత్కరించారు.

ప్రత్యేక హోదా సాధనకై అఖిలపక్షం ఏర్పాటు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంగా మార్చిందన్నారు. 2014లో రాష్ట్రం విడిపోయిన తర్వాత ఏర్పడ్డ డబల్ ఇంజిన్ సర్కార్ అప్పుడు కూడా ఏమీ చేయలేక పోయిందని ఇప్పుడు మళ్లీ ఏదో చేస్తామని పగడ్బాలు పలకటం రాష్ట్ర ప్రజలను మోసం చేయటమేనని ఆయన పేర్కొన్నారు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ప్రత్యేక హోదా తోనే సాధ్యమని అన్ని రాజకీయ పార్టీలు ఒకే స్టాండ్ మీద నుండి హోదా సాధించాలని ఆయన సూచించారు ఇప్పుడు కేంద్రంలో కొనసాగుతున్నది బిజెపి సర్కారు కాదని ఎన్డీఏ సర్కార్ అని గుర్తు చేశారు ఎన్డీఏలో భాగస్వామ్యంగా ప్రధానంగా టిడిపి బీహార్ నితీష్ కుమార్ ప్రభుత్వాలు మీద ఆధా రపడి ఈ నేపథ్యంలో ఇప్పటికే బీహార్ అసెంబ్లీలో ప్రత్యేక హోదా కోసం తీర్మానం చేసి కేంద్రంగా పంపడం జరిగిందని , ఇప్పటికైనా విభజన హామీలు ఆర్థిక మద్దుతుతోపాటు ప్రత్యేక హోదా కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై గట్టిగా కృషి చేయాలని కోరా రు. రాష్ట్ర విభజన అనంతరం పదేళ్లుగా అపరిష్కృతంగా మిగిలి పోయిన ఉభయ రాష్ట్రాల సమస్యలపై రెండు రాష్ట్రాల ముఖ్యమం త్రులు ద్వైపాక్షిక చర్చలు జరపడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి మహేష్, కృష్ణప్ప, వేణు గోపాల్ రెడ్డి, మురళి, విశ్వనాథ్ నాయక్, సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, సుమిత్రమ్మ, సుదీర్ కుమార్, వెంకటేష్, జ్యోతి చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు

భక్తులకు మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు

విశాలాంధ్ర-వేంపల్లి: గండిక్షేత్రంలో వెలసిన వీరాంజనేయస్వామి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని మాజీ చైర్మన్ ఎస్వి రమణ, టీడీపీ నాయకులు పిపి చెంద్రాయుడు, రెడ్డికిశోర్లు కోరారు. ఆ మేరకు వారు గండిక్షేత్రంలో ఈవో వెంకటసుబ్బయ్యను కలుసుకున్నారు. ఇటీవల నూత నంగా బాధ్యతలు చేపట్టిన ఈవోను వారు ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపీ పాలనలో గండిక్షేత్రం మరింత అభివృద్ధికి నోచు కుంటుందన్నారు. ఈ దఫా గండిక్షేత్రంలో నిర్వహించే శ్రావణ మహోత్స వాలకు టీడీపీ తరుపున తాము సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామ న్నారు. సాధారణంగా శ్రావణమాసంలో వీరాంజనేయస్వామి వారిని దర్శించుకునేందుకు స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు వస్తారన్నారు. ఇందులో మూడు, నాలుగు శనివారాల్లో లక్షలాది మంది భక్తులు రావడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇలాంటి సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అందుకు టీడీపీ తరుపున వంతు కర్తవ్య బాధ్యతలు చేపడతామని వారు వెల్లడించారు. ఇందుకు ఈవో కూడా సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

దివ్యాంగులకు వీల్‌చైర్లు వితరణ

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి భవిత దివ్యాంగుల విద్యా వనరుల కేంద్రం నందు చైతన్య మహిళా మండలి వారు. రూ. 2.20లక్షలు విలువైన వీల్ చైర్‌లను వితరణ అందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోఆర్డినేటర్ కేశవరెడ్డి,ఎంఈఓ జాఫర్ సాదిక్, స్టాలిన్ ఐజాక్ మేరీ ఎస్తేరు , స్టీఫెన్ పాల్ పాస్టర్, నాగన్నలు విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైతన్య మహిళా మండలి వారుపేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ముఖ్యంగా మహిళలు బాలబాలికల అభ్యున్నతి కోసం కృషి చేస్తారన్నారు. వీరి ద్వారా ఉచితంగా గ్రామీణ మహిళలకు వితంతు మహిళలకు టైలరింగ్ నందు శిక్షణ ఇచ్చి వారికి ఉచితంగా టైలరింగ్ మిషన్లు అందజేస్తారన్నారు. అవిధంగా బుట్టల అల్లికలు కూడా మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారి స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం జరిగిందన్నారు. . వీరికి పాడి పరిశ్రమ ఏర్పాటు కూడా చేస్తారన్నారు. మంచినీటి బోర్లు కూడా ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం జరిగిందన్నారు. ఇలాంటి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి చైతన్య మహిళా మండలి వారు భవితా దివ్యాంగుల కేంద్రమునకు వీల్ చైర్ లను బిబిడొనేషన్ గా ఇవ్వడం శు భపరిణామన్నారు. వీరి ద్వారా నడవలేనటువంటి చిన్నారులకు ఒక గొప్ప సహాయం అందించారని చెప్పి ఎంఈఓ అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని ఏర్పాటు చేయాలని కోఆర్డినేటర్ తెలిపారు. కేంద్రంలో చిన్నారులను చూడటంతో వీరికి కావలసినటువంటి సదుపాయాలన్నీ తప్పకుండా తమ చైతన్య మహిళా మండలి ద్వారా ఏర్పాటు చేస్తామని చెప్పి మేరీ ఎస్టేట్ గారు స్టీఫెన్ పాల్, నాగన్న తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేయటం ఒక గొప్ప వరం అని మైఖేల్ అన్నారు. కార్యక్రమంలో రామాంజనమ్మ, మాణిక్యరావు,మెయిన్ స్కూల్ హెచ్ ఎస్ హెచ్ ఎం రాజేశ్వరి, ఫిజియోథెరపిస్ట్ ఆనంద, ఐఈఆర్టి యశోద, సుజాత తల్లితండ్రులు పాల్గొన్నారు.

విశ్వ కర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రధాని మంత్రి అమలు చేస్తున్న విశ్వ కర్మ యోజన పథకాన్ని ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని విశ్వ కర్మ యోజన పథకం మేనేజర్ అంజూ కోరారు. మంగళ వారం కడప నగరంలో శిక్షణ పొందిన చేతి వృత్తిదారులను కలిసి శిక్షణపై నేర్చుకున్న అంశాలను మేనేజర్ తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విశ్వ కర్మ పథకానికి 18 రకాల చేతి వృత్తిదారుల దర ఖాస్తులు చేసుకోవచ్చు అన్నారు. ఈ పథకానికి దరఖాస్తులు చేసు కొన్న వారికి ఆయా వృత్తులకు సంబంధించి 6 రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తారన్నారు. 6 రోజుల పాటు శిక్షణ పొందిన వారికీ సాయి ఫండ్ క్రింద 4 వేలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. వేంపల్లెలోని ఉన్న 150 మంది కార్మికులు శిక్షణ పూర్తి చేసినట్లు చెప్పారు. లక్ష రూపాయల రుణానికి 5 శాతం వడ్డీ కట్టాల్సిన వస్తుందని చెప్పారు. కాబట్టి ఉపాధి పొందేందుకు ప్రతి కార్మికుడు విశ్వ కర్మ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ శిబిరంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు, ట్రైనర్స్ హరినాథ్ రెడ్డి, శిరీషా, కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో యుద్ధ ప్రాథమికన పనులు

విశాలాంధ్ర-సిద్ధవటం : చినుకు పడితే చెరువు కుంటలా మారుతున్న అంగన్వాడి భవనం వద్ద.. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టడం జరిగింది. సిద్ధవటం మండలం జ్యోతి గ్రామపంచాయతీలో విసిట్ చేసిన జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి దృష్టికి గ్రామ సమస్యలపై సంబంధిత గ్రామస్తులు, మీడియా ప్రతినిధులు తీసుకురావడం జరిగింది.. అందుకు స్పందించిన జిల్లా కలెక్టర్.. నీరు నిల్వ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి, తక్షణమే సమస్యను బాగుచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఆ మేరకు సోమవారం జ్యోతి గ్రామ సచివాలయ కార్యదర్శి శివయ్య దృష్టి సారించి.. గ్రామ సర్పంచ్ సుబ్బమ్మ సహకారంతో.. నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో మట్టిని తోలించి.. అంగన్వాడీ పరిసరాలను పరిశుభ్రంగా చేయించడం జరిగింది. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చూస్తూ.. జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించం

ఐఐఐటి పరిపాలన అధికారి పెనుగొండ రవికుమార్.

పరిపాలనాధికారిగా తన మార్క్‌ను చూపిస్తున్న పెనుగొండ రవికుమార్

ట్రిపుల్ ఐటిలో గంజాయి కలకలంపై యాజమాన్యం సీరియస్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ట్రిపుల్ ఐటీ ఏవో పెనుగొండ రవి కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థుల హాస్టల్ గదులలో తెల్లవారుజామున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరిపాలనాధికారి,సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ కెరటేకర్స్ తో సహా 10 మంది ఫ్యాకల్టీ తో కలిసి హాస్టల్ గదులలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఈమధ్య కాలంలో ట్రిపుల్ ఐటి లో గంజాయి కలకలం రేపడంతో సీరియస్ గా తీసుకున్న పరిపాలన అధికారి యూనివర్సిటీ లోని క్రమశిక్షణ కమిటీ తో అత్యవసర సమావేశాన్ని నిర్వహించి,అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇక నుండి ప్రతి బిల్డింగ్ వద్ద సెక్యూరిటీ గార్డులు ప్రతిరోజు తనిఖీలు నిర్వహించేలా కేర్ టేకర్లకు ఆదేశాలు జారీచేశారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. సెక్యూరిటీ సిబ్బంది విద్యార్థుల నుండి ఎలక్ట్రికల్ వస్తువులు రైస్ కుక్కర్, హీటర్లు, ఐరన్ బాక్సులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో సెక్యూరిటీ ఆఫీసర్ శర్వాన్, వార్డెన్ కోనప్ప, క్రమశిక్షణ కమిటీ సభ్యులు వీరరాఘవారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి,వినోద్, కార్తీక్, బ్రహ్మం,సెక్యూరిటీకేర్ టేకర్స్ అందరు మరియు 20 మంది సెక్యూరిటీ స్టాఫ్ పాల్గొన్నారు.

కువైట్ యాదవ సంఘం 30 వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- అట్లూరు : మండల పరిధిలోని అట్లూరు క్రాస్ రోడ్ఎల్లు గారి పల్లె పునరావస కాలనీకి చెందిన మేకల గంగమ్మ భర్త గతంలోని అనారోగ్య కారణాల వల్ల మృతి చెందడం పట్ల ఆర్థిక స్తోమత లేక అనారోగ్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో కుటుంబ ఖర్చులకోసం కువైట్ యాదవ సంఘాన్ని ఆశ్రయించింది. కువైట్ యాదవ సంఘం అధ్యక్షులు చల్ల బాబు యాదవ్, అట్లూరు మండల అధ్యక్షులు అవుల పోలు మున య్య యాదవ్ లు వృద్ధురాలికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించడం జరి గింది. ఈ మొత్తాన్ని ఈరోజు మేకల గంగమ్మకు యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్ అందజేశారు.

ఉచిత ఇసుక పాలసీ విధానం రాష్ట్ర ప్రగతికి బాట:ఎమ్మెల్యే నల్లారి

, నెరవేరనున్న పేదల సొంత ఇంటి కల- ఇసుక మాఫీయా కు ఇక ఫులు స్టాప్: శాసన సభ్యులు నల్లారి

విశాలాంధ్ర- పీలేరు :-పరిపాలన అంటే ప్రజలతో వ్యాపారం చేయడం కాదు, ప్రజలకు సౌకర్యాలు కల్పించడమని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకోరావడం, భవన నిర్మాణ కార్మికులు, సామాన్యులకు భారీ ఊరట లభించిందని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో ఫ్రీ శాండ్ 43 ను విడుదల చేసి అమల్లోకి తీసుకురావడం, లాభపేక్ష లేకుండా అభివృద్ధికి బాటలు వేయడం అభినంద నీయమని అన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలను నిరోదిస్తూ,రాష్ట్ర ప్రజల ప్రగతే ధ్యేయంగా పాలసీ రూపొందించడం, నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుందని,సుప్రీం కోర్టు, హైకోర్టు,ఎన్జీ టి నిబంధనలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ దెబ్బ తినకుండా ఉచిత ఇసుకను అందిస్తూ,జిల్లా స్థాయిలో శాండ్ కమిటీలుఏర్పాటు చేసి కలెక్టర్,సంయుక్త కలెక్టర్, ఆర్డీవోలు, మైనింగ్ అధికారులు పర్య వేక్షిస్తారని అన్నారు.బడుగు, బలహీన వర్గాలు అభ్యున్నతికి, రాష్ట్ర ప్రగతికి బాటలు వేసి నాణ్యమైన ఇసుక ప్రజలకు, భవన నిర్మాణ కార్మికులకు అందించాన్నదే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు. కూటమి పార్టీ మ్యానిఫెస్టోలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతామని అన్నారు.

కళలను ఆదరించాలి

కళాకారులకు చేయూతనివ్వాలి

విశాలాంధ్ర-రాజంపేట : కళలను ఆదరించి, కళాకారులకు చేయూతనివ్వాలని ప్రముఖ సినీ నటుడు జబర్దస్త్ ఫేమ్ మరియు శ్రీదేవి డ్రామా కంపెనీ కొరియోగ్రాఫర్ రాము మాస్టర్, సినీ దర్శకుడు శివమణి రెడ్డి అన్నారు. మంగళవారం పెనిగలపాటి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో శివ డాన్స్ అకాడమీ రెండవ బ్రాంచి నూనెవారిపల్లి లోని సాయి విద్యాలయ పాఠశాల వద్ద ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగాసినీ కొరియోగ్రాఫర్ రాము మాస్టర్, దర్శకుడు శివమణి రెడ్డి, 27 వ వార్డు కౌన్సిలర్ రేనాటి రాఘవేంద్ర వర్మ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి సంప్రదాయబద్ధంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నృత్య సాధన వలన మానసిక, శారీరక రుగ్మతలు తొలగుతాయని అన్నారు. డాన్స్ మాస్టర్ శివ అంకితభావంతో రాజంపేట ప్రాంతంతోపాటు కడప, అన్నమయ్య జిల్లాలలో ఎంతోమందిని నృత్య కళాకారులుగా తీర్చిదిద్దుతున్నారని, 21 ఏళ్లుగా అపార అనుభవం కలిగిన శివ మాస్టర్ వద్ద శిక్షణ పొందిన అనేకమంది కళాకారులు నేడు నృత్య గురువుగా చలామణి అవడం గర్వకారణమని తెలిపారు. నృత్య కళాకారుడు శివ మాస్టర్ మాట్లాడుతూ తనను ఇంతకాలం ఆదరించిన రాజంపేట ప్రజలకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. తాము కూచిపూడి, జానపదం, సినీ నృత్యం, కోలాటం వంటి వివిధ సాంస్కృతిక కళలలో శిక్షణ ఇస్తున్నామని, తమ రెండవ బ్రాంచ్ ని కూడా ఆదరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో నృత్య కళాభిమానులు, డాన్స్ మాస్టర్లు, విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు గుర్తించండి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్ :రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని జాతీయ రహదారి అనుకొని ఉన్న కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు గుర్తించాలని కలెక్టర్కు ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ మంగళవారం ఆర్డిఓ రంగస్వామిని ఆదేశించారు . కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో రంగస్వామి రెవిన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆర్డీవో రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతూజాతీయ రహదారిపై ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించి నివేదిక అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తాసిల్దార్ రవి, ఆర్ఐ స్రవంతి, సర్వేయర్ రామాంజులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

చమర్తి ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ఉచిత ఇసుక విధానంతో ఊపందుకున్న నిర్మాణరంగం

విశాలాంధ్ర -రాజంపేట: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ఉచిత ఇసుక విధానంతో నిర్మాణరంగం తిరిగి ఊపొందుకున్నదని మీడియా సమావేశంలో తెలిపారు. ఉచిత ఇసుక విధానం అమలులోకి వచ్చిన సందర్భంగా తన క్యాంపు కార్యాలయం నందు భవన నిర్మాణ కార్మికులతో కలిసి చమర్తి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈసందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ వైకాపా పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి అడ్డగోలు విధానాల వలన, సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇసుక కొనలేని స్థితికి చేరి తద్వారా అన్ని రంగాలు కుదేలయ్యాయన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే అధికారంలోకి వచ్చిన ఒక్క మాసంలోని ఉచిత ఇసుకను ప్రజలకు అందించడం గర్వనీయమన్నారు. భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ ఇసుక లభించక గత ఐదేళ్లలో తమంత దుర్భర జీవితాలు అనుభవించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఉచిత ఇసుక విధానంతో తిరిగి మా కుటుంబాలలో వెలుగులు నిండుకున్నాయని ఈ సందర్భంగా చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ రోడ్డు రవాణా రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ భాష,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి అబు బకర్,రాజంపేట మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్కే కరీమ్, శవనవారి పల్లి సర్పంచ్ కోటయ్య నాయుడు,సీనియర్ నాయకులు జీ,వి సుబ్బరాజు,తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు,హస్తివారి పల్లెరామ్మోహన్ రాజు,ఒంటిమిట్ట శివారెడ్డి,బోడిచెర్ల శ్రీనివాసులు, మైనారిటీ నాయకులు రంతూ, మల్లికార్జున,సాలాబాదు చౌడయ్య,లక్ష్మీ రెడ్డి,మౌలాలి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విలేఖరిపై చేయి చేసుకున్న సిఐపై ఎస్పీకి ఫిర్యాదు

విశాలాంధ్ర-రాయచోటి :రాయచోటి పట్టణం విశాలాంధ్ర దినపత్రిక రూరల్ విలేఖరి రవికుమార్ పై రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తులసి రామ్ చేయి చేసుకోవడం పట్ల అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావుకు జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విలేకరులు ఫిర్యాదు చేశారు. జనవరి నెలలో క్యాలెండర్ అడ్వర్టైజ్మెంట్ తులసీ రామ్ ఇచ్చారు. ఆ డబ్బులు అడిగినందుకు సీఐ కోపముతో ఊగిపోతూ విలేకరి చెంప చెల్లుమనిపించారు. ఈ విషయం బయట చెప్తే నీ అంత చూస్తానని బెదిరించి రూ.10వేలు డబ్బులు ఇచ్చి పంపించినట్లు రవికుమార్ ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలోని ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన పంచాయతీ కార్యదర్శులు

విశాలాంధ్ర-కడప రూరల్ : నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్‌ను పంచాయతీ కార్యదర్శులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే శానిటేషన్ కూడా బాగుండాలని సూచించారు. మొన్న జరిగిన పెన్షన్ల పంపిణీలో అందరూ చాలా బాగా పనిచేశారన్నారు. మీరందరూ ఆయా గ్రామాలలో కష్టపడి పనిచేస్తే అందరికీ మంచిపేరు వస్తుందని సూచించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో నారాయణరెడ్డి, భాస్కర్, అన్వర్‌బాష, రాథోడ్ తదితరులు ఉన్నారు.

దోమల నివారణ కొరకు ఏసియం పిచికారీ

సబ్ - యూనిట్ అధికారి సిద్దయ్య

విశాలాంధ్ర-వేముల: వేముల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయము లో దోమల నివారణ కొరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేయడమైనది. ఈ కార్యక్రమములో సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య. మట్లాడుతూ హాస్టల్ సెలవులు పూర్తి చేసుకొని పునః ప్రారంభించడంతో ముందుస్తు జాగ్రత్త చర్యలుగా జిల్లా మలేరియా అధికారి శ్రీమతి. మనోరమ ఆదేశాల మేరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేయడమైనది. ఈ ఆల్ఫాసైపర్ మిత్రిన్ 10 నుండి 12 వారాల వరకు దాని యెక్క పని సామర్థ్యం కలిగి ఉంటుంది. స్ప్రేయింగ్ చేసిన ప్రదేశంలో దోమ వాలితే నిముషాల్లో చనిపోతుంది అని సిద్ధయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ శారదా. ఏ.ఎన్.యం. వసుంధర పాల్గొన్నారు.

బైవోల్టిన్ హైబ్రిడ్ పట్టు పురుగులతో అధిక లాభాలు

సిరికల్చర్ ఏడి రామమోహన్

విశాలాంధ్ర-పెద్దమండ్యం : బైవోల్టిన్ హైబ్రిడ్ పట్టుపురుగుల వలన అధిక లాభాలు పొందవచ్చని సిరికల్చర్ ఏడి రామ్మోహన్ పేర్కొన్నారు మంగళవారం ఆయన పాపేపల్లి పంచాయతీ చల్లవారిపల్లి లోబైవోల్టిన్ పట్టుపురుగులు పెంపకాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బై వోల్టిన్ పట్టుగుళ్ళకు మార్కెట్లో అధిక ధర రైతులు బైవోల్తిన్ పట్టుపురుగుల పెంపకాన్ని చేపట్టినట్లయితే అధిక లాభాల పొందవచ్చు అన్నారు, అలాగే ప్రభుత్వం పట్టుపురుగులు పెంపకం కోసం ప్రభుత్వం రాయితీ సౌకర్యం కల్పిస్తుందని, అని తెలిపారు, ఒక ఎకరా మలబరి సాగుకు 30000 రూపాయలు ఇస్తున్నదని అయితే ఎస్సీ ఎస్టీ లు 10 శాతం, ఇతర కులాల వారు 25 శాతం రైతు వాటా చెల్లించాలని, అలాగే పట్టుపురుగుల పెంపకం గదికి వెయ్యిచదరపు అడుగులు కలిగిన దానికి నాలుగు లక్షల రూపాయలు,700చదరపు పట్టుగూళ్ల పెంపకం గదికి మూడు లక్ష రూపాయలు ప్రభుత్వం ద్వారా పొందవచ్చని, అయితే ఎస్సీ ఎస్టీ రైతులు 10 శాతం, ఇతరులు 25% రైతు వాటా చెల్లించాలని అన్నారుపట్టు బైవోల్టిన్ పట్టు గుళ్ళ ను విక్రహించడానికి మదనపల్లి మార్కెట్ అందుబాటులో ఉంది అని తెలిపారు, ఈ సౌకర్యం ను రైతులు సద్వినియోగం చెంచుకోవసలని ఆయన కోరారు,ఈ కార్యక్రమం లో సిరికల్చర్ ఆఫీసర్ శ్రీనాథ్ రావు, రైతులు రమణారెడ్డి, తిమ్మారెడ్డి, చంద్రబాబు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక జిల్లా యూత్ ఉపాధ్యక్షుడునిగా మారుతి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా జనవిజ్ఞాన వేదిక జిల్లా యూత్ ఉపాధ్యక్షుడిగా మంటి మారుతిని నియమించినట్లు జిల్లా జనవిజ్ఞాన వేదిక యూత్ కన్వీనర్ వినయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం మారుతి కి నియమకపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సైన్స్ పట్ల అవగాహన సదస్సులు, మూఢనమ్మకాలు నుండి విద్యార్థులకు, యువతకు అవగాహన సదస్సులు ఎల్లప్పుడూ నిర్వహిస్తూనే ఉంటుందన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల కోసం యువత కోసం మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. తన మీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను బాధ్యతగా నిర్వహిస్తానని నూతంగా ఎన్నుకోబడిన మారుతి అన్నారు.

తప్పుడు ప్రచారాలను ఆపండి

కడపలో జిల్లా వైసీపీ అధ్యక్షుడు సురేష్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పులివెందుల ఎమ్మెల్యేగా వైఎస్ జగన్ రాజీనామా, కడప ఎంపీ గా వైఎస్ అవినాష్ రాజీనామా అంటూ వచ్చిన వార్తలను తప్పుడు ప్రచారాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. మంగళవారం నగరంలోని వైసీపీ పార్టీ ఆఫీసులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కేవలం దుష్ప్రచారం చేయడం దారుణం అన్నారు. 2011 లో జరిగిన కడప పార్లమెంట్ ఉప ఎన్నికలలో కడప దెబ్బ డిల్లి అబ్బా అనేలా ప్రజల తీర్పు ఇచ్చారన్నారు. వైఎస్ జగన్ కు వచ్చిన మెజారిటీ ఒక చరిత్రాత్మకం అన్నారు. ఉచిత ఇసుక అని ప్రజలను మభ్య పెట్టారు.. ఒక ట్రాక్టర్ ఇసుక 3500 అమ్ముతున్నారు అన్నారు. 1700 ప్రభుత్వానికి చెల్లించేలా, మిగతా మొత్తం ట్రాక్టర్ కు వసూలు చేస్తున్నారనీ తెలిపారు. ప్రజలను మోసపూరిత హామీలు ఇచ్చారు తప్ప.. నెల లోపే ప్రజలను నిట్ట నిలువునా ముంచుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుకు ఒక్క చర్య అయినా తీసుకున్నారా. అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్ ఒక్కడే అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు కువైట్ కమిటీ సభ్యుల ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి ఆధ్వ ర్యంలో హవెల్లిలోని ఆర్ఆర్ హోటల్‌లో ఘనంగా మహానేత దివంగత ముఖ్యమంత్రి జయంతి సందర్భంగా ఘన నివాళిలు అర్పించారు. ఈ సందర్భముగా బాలిరెడ్డి గారు మాట్లాడుతూ అపరాభగీరధుడు, సంక్షేమ సారధి, ఆరోగ్యశ్రీ ప్రదాత, బడుగు బలహీన వర్గాల సంక్షేమ సారధి అయినా మహా నాయకుడు ప్రతి తెలుగు వారి గుండెల్లో శాశ్వతంగా ఉంటారని వారు లేని లోటు వారి తనయుడు వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఒక్కరే తీర్చగలరని తెలిపారు. ఈ కార్యక్రమములో గల్ఫ్ ఆడ్వైజర్ యం.వి. నరసారెడ్డి, నాయని మహేశ్వర్ రెడ్డి, కో కన్వీనర్ రమణ యాదవ్, గల్ఫ్‌ప్రతినిధి నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కమిటీ నాయకులు పులపుత్తూర్ సురేష్ రెడ్డి, వి.పి. రామచంద్ర రెడ్డి, గజ్జల నరసా రెడ్డి, పాటూరు వాసుదేవరెడ్డి,పిడుగు సుబ్బారెడ్డి, ఆరవ సుబ్బారెడ్డి, చంద్ర, హరిప్రసాద్, బసిరెడ్డి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర - సుండుపల్లె : విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఏబీవీపీ ఎప్పుడు విద్యార్థిని విద్యార్థులకు అండగా ఉంటుందని ఏబీవీపీ అన్నమయ్య జిల్లా కన్వీనర్ నాగిరెడ్డి తెలిపారు. మంగళవారం ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవం, జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా సుండుపల్లి మండల కేంద్రంలో ఎంకెఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల కోసం పోరాటాలే కాకుండా విద్య వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలియజేశారు. సేవా రంగంలోనూ ఏబీవీపీ ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి నాయకులు నందకిషోర్, హరి, సిద్దేశ్వర తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి

వివేకానంద ఫౌండేషన్ చైర్మన్ రామకృష్ణారెడ్డి సూచన

విశాలాంధ్ర -ముద్దనూరు : విద్యార్థులు చిన్ననాటి నుంచే విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని వివేకానంద ఫౌండేషన్ చైర్మన్ రామకృష్ణారెడ్డి పేర్కోన్నారు. మంగళవారం పట్టణంలోని బాలురు ఉన్నత పాఠశాలలో వివేకానందుని భోధనలు- మానవతా విలువలపై జరిగిన చైతన్య సదస్సులో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఒత్తిళ్ళకు గురికాకుండా పట్టుదలతో చదవాలన్నారు. పెడదారిని పట్టకుండా, సమాజంలో వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని, పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడి, స్వామి వివేకానందుని ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు బాలురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజబాబు మాట్లాడుతూ సమాజంలోని ఎంతోమంది అభాగ్యులు, అనాధలకు సేవ చేస్తూ.. విద్యార్థులను సన్మాన మార్గం లో పయనించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మనాభరెడ్డి ,కుండాభాస్కర్ మాట్లాడుతూ స్వామి వివేకానందుడు, అబ్దుల్ కలాం లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న 90 మంది విద్యార్థులకు ఉచితంగా వివేకానందుడి జీవితం - సందేశం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వివేకానంద సేవాశ్రమ మునకు పాఠశాలలోని ఉపాధ్యాయులు పద్మనాభరెడ్డి 5000 రూపాయలు, కుండా భాస్కర్ 5000 రూపాయలు విరాళం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరెడ్డి, అన్వర్ భాష, సంస్థ ప్రతినిధులు టి వెంకట సురేష్, కేతన శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి

- మంత్రి ప్రకటనతో అనర్హుల్లో ఆందోళన

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటి నియోజకవర్గంలోని రామాపురం, సంబేపల్లె, రాయచోటి, గాలివీడు, చిన్నమండెం, లక్కిరెడ్డిపల్లె గత ప్రభుత్వంలో అనర్హులకు ప్రభుత్వ భూమిని పట్టాల రూపంలో ఇచ్చిన రెవెన్యూ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అనర్హులు పట్టాలు పొందిన రాజకీయ నాయకుల్లో ఆందోళన మొదలైంది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గత వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ భూమిని రాజకీయ ఒత్తిళ్లకు లొంగి అనార్హులకు పట్టాలిచ్చిన అన్నిటిని రద్దు చేయాలని రెవెన్యూ అధికారులు ఆదేశించడం జరిగింది. దీంతో రెవెన్యూ అధికారులలో ముందు నుయ్యి వెనక గొయ్యి అన్న చందంగా తయారయింది. గత వైసిపి ప్రభుత్వం హయాంలో వైసిపి గ్రామస్థాయి మండల స్థాయి నాయకులు రాజకీయ ఒత్తిళ్లు పెంచి, మామూళ్లు అందజేసి ప్రభుత్వ భూమిని డీకేటి పట్టాలు పొందారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని డీకేటి పట్టాల రూపంలో అందజేయడం జరుగుతుంది. రెవెన్యూ అధికారులు చాలాచోట్ల మామూళ్లకు కక్కుర్తి పడి అనర్హులకు భూస్వాములకు ధనవంతులకు ప్రభుత్వ భూములను డీకేటి పట్టాల అందజేశారు. రామాపురం, సంబేపల్లె, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె మండలాల్లో ప్రభుత్వ భూములు పట్టాలు తీసుకున్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ రాయచోటి నియోజవర్గం నుంచి మంత్రి పదవిని అధిష్టించిన రాంప్రసాద్ రెడ్డి అనర్హులు పొందిన పట్టాలను అక్రమంగా ఆక్రమించుకున్న భూములను రెవిన్యూ అధికారులు వెంటనే స్వాధీనం చేసుకుని ఆ భూముల్లో బోర్లు పెట్టాలని ఆదేశించారు. దీంతో రాయచోటి నియోజకవర్గంలో అక్రమంగా పట్టాలు పొందిన, ఆక్రమించుకున్న వారిపై పలుచోట్ల చర్చించుకోవడం జరుగుతున్నది. గత వైసీపీ ప్రభుత్వంలో అనర్హులు పొందిన పట్టాలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆర్‌టి యాక్ట్ ద్వారా వివరాలు సేకరించి మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఫిర్యాదు చేస్తున్నారు. అయితే ఈ అనర్హుల పట్టాలు రద్దు అవుతాయా లేదా అనే అంశం కొంతకాలం వేసి చూడాల్సిందే.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన మాజీ చైర్మన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం బొమ్మవరం కు చెందిన ఉమ్మలరాజు సుధాకర్ రాజు మోటర్ బైక్ మీద కోడూరు కు వస్తుతున్న సమయంలో రాఘవ రాజుపురం శివాలయం సమీపంలో మంగళవారం 716 నెంబరు గల కడప రేణిగుంట జాతీయ రహదారిపై కారు మోటర్ బైక్ ను ఢీ కొనడంతో సుధాకర్ రాజు కు కుడి కాలుకు బలమైన గాయం తగిలింది.ప్రథమ చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు.విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగరాజు రవికుమార్ రాజు హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి పరామర్శించారు.సుధాకర్ రాజు ఆరోగ్యం గురించి డాక్టర్ ను అడగడంతో తిరుపతి వైద్యశాలకు తరలించాలని సూచించడంతో వెంటనే అంబులెన్స్ లో తిరుపతి కి తరలించి చైర్మన్ మానవత్వాన్ని చాటుకున్నారు.

కూటమి ప్రభుత్వం వల్ల ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ లో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం వల్ల ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని జనసేన నాయకులు తుంగ రమణయ్య అన్నారు మంగళవారం ఎమ్మెల్సీ హరి ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా విజయవాడ జనసేన పార్టీ కార్యాలయంలో కడప నగరానికి చెందిన ప్రముఖ జనసేన నాయకులు తుంగ రమణయ్య ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యక్తిగత కార్యదర్శి హరిప్రసాద్ ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు తుంగ రమణయ్య మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కడప అసెంబ్లీ నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి వగెలుపు కు జనసేన కీలక పాత్ర వహించిందని చాలామంది జనసైనికులు పార్టీ నిర్ణయం పై కట్టుబడి ఎటువంటి స్వార్థం లేకుండా నిజాయితీగా పనిచేశారని తెలిపారు. కష్టపడి పనిచేసిన వారిని గుర్తించే తగిన ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్సీ హరిప్రసాద్ ని కలిసిన సందర్భంలో ఆయన అన్నారు. భవిష్యత్తులో కష్టపడి పని చేసిన వారందరికీ తగిన ప్రాధాన్యత కలిగిస్తావని ఆయన భరోసా కల్పించినట్టు తెలిపారు. అలాగే కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ భూపేష్ రెడ్డి కూడా టీడీపీ కార్యాలయంలో కలిసి మీ ఎన్నికల ప్రచారంలో జనసేన పార్టీ తమవంతు ప్రచారము చేశామని ఆయన ను కలిసిన సందర్భంగా తెలిపామని అన్నారు.

శిల్పారామంలోని సమస్యలను పరిష్కరించండి :రవిశంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : శిల్పారామంలో పనిచేస్తున్న కార్మికులకు, సిబ్బందికి కనీస వేతనాలకు నోచుకోవడం లేదని, వినోదకరమైన ఆట వస్తువుల మరమ్మత్తులకు కూడా నోచుకోలేదని ఆయన తెలిపారు. మంగళవారం ఆర్ సి పి బృంద సభ్యులతో కలసి ఆయన శిల్పారామం నందు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కడప నగరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా వినోదాన్ని ఆహ్లాదాన్ని పంచే శిల్పారామం కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదని, శిల్పారామాన్ని పరిశుభ్రంగా ఉంచుటకు తగినంత మంది సిబ్బంది లేరని ఉన్న కొద్దిమందితోనే పనులు సాగిస్తున్నారని, ఊరికి వెలుపల ఉన్న ప్రాంతం కనుక తేళు, జరూలు, మండ్రగబ్బలు, పాములు మొదలైన విషపురుగులు అధికంగా తిరుగుతూ ఉన్నాయని కార్మికులందరికీ బూట్లను, గ్లౌజులను అందించాలని, శిల్పారామం ప్రధాన గేటు కుడి ఎడమల భాగాలలో నిరుపయోగంగా 13 కెవి విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని వాటను తొలగించాలని ఆయన కోరారు. వారాంతర సెలవులలో కుటుంబ సభ్యులతో కలసి ప్రశాంతత కోసం నగర ప్రజలు తండోపతండాలుగా వస్తూ ఉంటారని వారికి ఉచితంగా ఉల్లాసాన్ని, సంతోషాన్ని కలిగించే ఊయలలు మరికొన్ని ఆట వస్తువులు మరమ్మతులకు నోచుకోక దూరమయ్యాయని వెంటనే వాటిను బాగు చేసి అందుబాటులోకి తీసుకురావాలని, కార్మికులందరికీ సమాన హక్కులు కల్పించి సమాన వేతనాన్ని అందించాలని, ఆంధ్ర ప్రదేశ్ శిల్పారామం బాధ్యులుముని రావు దృష్టికి తీసుకెళ్లారు, ఆయన సమస్యలపై స్పందిస్తూ శిల్పారామానికి సంబంధించిన సీఈవో, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇంక నియమితులు కాలేదని త్వరలోనే సమస్యలన్నిటిని పరిష్కరించి మరింత అభివృద్ధి పరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, రాయలసీమ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి తస్లీమ్, నాయకులు విజయ్ కుమార్, గంగన్న, పెంచలయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించబడాలి :జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాజంపేట: ప్రజల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించబడాలని, మండలాలలో ఎటు వంటి సమస్యలు ఉన్న ఉన్నా, దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగళవారం మధ్యాహ్నం రాజంపేట ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ తో పాటు రాజంపేట డివిజన్ పరిధిలోని తహసిల్దార్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ ఎల్ ఏ పరిధి దాటిన సమస్యలు, సిసిఆర్సి కార్డులు తదితరు అంశాలపై దృష్టి సారించి త్వరగా వాటన్నిటిని పరిష్కరించాలన్నారు. వారం వారం మండల తాసిల్దార్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని ఆర్డీవోని ఆదేశించారు. ఈ సమావేశంలో రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు రాజంపేట డివిజన్ పరిధిలోని తాసిల్దార్లు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం..రూ10 వేలు అపరాధం

విశాలాంధ్ర - బద్వేలు :గోపవరం మండలం బద్వేల్ టౌన్ పరిధిలోని హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం గోపవరం తాసిల్దార్ రోశయ్య వీఆర్వో చెన్నకేశవఎస్ ఈ బి ఎస్సై మోహన్ బాబు పోలీస్ సిబ్బంది జరిపిన దాడుల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను బద్వేల్ కి చెందిన వెంకటకృష్ణ ను అరెస్టు చేసి ఇసుక ట్రాక్టర్ను సీజ్ చేసి 10000 అపరాధ రుసుము విధించిమొదటిసారి చేసిన కారణం ద్వారా హెచ్చరించి ఆ రుసుమును ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరిగినది మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా పర్మినెంట్ లేకుండా ఇసుక రవాణా చేసినచో ఎంతటి వారైనా కేసులు బనాయించి వారి పైన చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని తాసిల్దార్ రోశయ్య తెలియజేశారు.

ప్రభుత్వ భూములలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేల్ మున్సిపాలిటీలోని మున్సిపల్ కమిషనర్ గారికి మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 35 వార్డులలో ఉన్న గవర్నమెంట్ ల్యాండ్లో బోర్డు నాటాలని బద్వేల్ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బసవి రమేష్ వినతి పత్రం ఇచ్చి తెలియ జేశారు. గత 5 సంవత్సరాలు వైయస్సార్సీపి పార్టీలో కబ్జా చేసిన ప్రతి స్థలాన్ని మున్సిపాలిటీ కమిషనర్ రిటర్న్ తీసుకొని బోర్డు నాటాలని తెలియజేశారు. ప్రజల సొమ్ము దోచుకుంటున్న కబ్జాదారులను హరికట్టాలని తెలియజేశాము దానికి కమిషనర్ సానుకూలంగా స్పందించారు అతి త్వరలోనే బోర్డులు నాటు తామనితెలియజేశారు ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం నాయకుల నందకిషోర్ గోపారం మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డి సురేంద్ర రాయల్ వెంకటేష్ క్రాంతి కుమార్ బద్వేల్ మండల నాయకులు సాయికుమార్ నరసింహ యాదవ్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణలలో ముమ్మర తనిఖీలు

విశాలాంధ్ర -బద్వేలు : వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్, గుంటూరు వారి ఆదేశాల మేరకు మంగళ వారంబద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలము లోని సాయికృష్ణ ట్రేడర్స్, పిసిఎన్ ఆగ్రో ఏజెన్సీస్ అనే ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు షాపు ను రాష్ట్ర వ్యవసాయ విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. లైసెన్సు గడువు, స్టాక్ రిజిస్టర్ నిల్వలు, గోడౌన్స్ నిల్వలు,రసీదు బుక్స్, ఇన్వాయిస్స్,వే బిల్స్, ఫార్మ్ ఓ లు మొదలైనవి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. చట్టబద్ధ వ్యాపారం చేయాలని, ధరల, స్టాక్ బోర్డు పట్టిక లో వివరాలు రాయాలని, రైతులకు కొన్న మొత్తానికి రసీదులు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. అలాగే నాణ్యమైన ఎరువులు,క్రిమిసంహారక మందులు విత్తనాలు మాత్రమే అమ్మాలి. గడువు ముగిసిన ఉత్పాదకాలు ఎ ట్టి పరిస్థితి లో అమ్మరాదు. బిల్స్ లో రైతుల పూర్తి చిరునామా, మొబైల్ నెంబర్ సేకరించాలి. సంతకాలు, వేలి ముద్రలు సేకరించాలి. ధరల పట్టిక ప్రదర్శించాలి. బస్తాల తూకం ఖచ్చితంగా ఉండాలి లేనిచో చట్ట పర మైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మండల సమావేశాలపై అశ్రద్ధ !

తీర్మానాలతో సరి - పరిష్కారాలు శూన్యం
గైర్హాజరవుతున్న అధికారులపై చర్యలేవీ ?
నూతన కలెక్టర్ దృష్టి సారించాలని వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రజాస్వామ్య వ్యవస్థలో స్థానిక సంస్థలే కీలకం. ఇలాంటి వాటి మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారింది. స్థానిక సంస్థలు బలోపేతం అయ్యేలా పాలకులు, అధికార యంత్రాంగం ఈ వ్యవహారంలో నిబంధనలను పక్కకు రాజేసి వ్యవహరిస్తున్న ఫలితంగా ఉద్దేశించిన మేరకు సంస్థలు లక్ష్యాలను సాధించలేకపోతున్నాయని చెప్పవచ్చు. మండల పరిషత్ సర్వసభ్యసమావేశాల్లో ప్రభుత్వ శాఖలకు సంబందించిన మండల స్థాయి అధికారులు విధిగా హాజరుకావాల్సిన ఆవశ్యకత ఉంది. ఆ మేరకు ఆయా అధికారులకు పరిషత్ యంత్రాంగం సమాచారం కూడా అందిస్తుంది. అయినప్పటికీ సమావేశాలకు కిందిస్థాయి ఉద్యోగు లను పంపించడమో, పూర్తిగా గైర్హాజరు కావడమో జరుగుతోంది. ఎర్రగుంట్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో ఇది వరకే పలు దపాలు గైర్హాజరవుతున్న శాఖల అధికారులపై తీర్మానాలు ఆమోదించి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు చెప్పడం జరిగింది. అయితే ఇప్పటి వరకు ఏ శాఖ అధికారిపై కూడా శాఖాపరమైన చర్యలు లేకపోవడం గమనార్హం. దీంతో గైర్హాజరీకి అలవాటు పడ్డ వారు దుమ్మా కొడుతూనే ఉన్నారు. ముఖ్యంగా విద్యుత్ శాఖకు సంబందించి (రూరల్) పలు సమావేశాల్లో సభ్యులు లేవనెత్తిన సమస్యలపై సమాధానాలు చెప్పేవారే కరువయ్యారు. సమావేశా లకు హాజరుకావాల్సిన అధికారి లేని సమయంలో మరో ఉన్నతా ధికారి రావాల్సి ఉంటుంది. కానీ సాధారణ ఉద్యోగిని పంపుతుం డడంతో సభ్యుల ప్రశ్నలపై సదరు ఉద్యోగికి అవగాహన కూడా ఉండని కారణంగా అవి యధాతధంగా అపరిష్కృతంగానే నిలిచి పోతున్నాయి. ముఖ్యమైన శాఖల అధికారులు సైతం తరచూ దుమ్మా కొడుతుండడం గమనార్హం. సభ్యులు ప్రజాప్రతి నిధులుగా వ్యవహరిస్తూ సమస్యలను సర్వసభ్య సమా వేశపు వేదికగా పరిష్కరించుకోవాలన్న తలంపుతో హాజరవుతారు. కానీ వీరి బాధ అరణ్యరోదనగా మిగిలి పోతోంది. ఇలాంటి నేపథ్యంలో గైర్హాజరవుతున్న శాఖ ల అధికారుల తీరుపై శాఖాపర చర్యలకు తీర్మానం ఆమోదించి ఉన్నతాధికారులకు పంపిన విషయం కూడా తెలిసిందే. అయినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు. ఈ నేపథ్యంలో ఆయా ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలు ప్రస్తావి స్తున్నప్పటికీ వాటికి పరిష్కారం లభించకపోవడంతో తాము ఎందుకు సమావేశాలకు రావాలో బోధపడడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్న తీరు పరిస్థితికి అద్దం పడుతోంది.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నూతన ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 11వ తేదీ మండల పరిషత్ కార్యాలయ సభాభవనంలో జరగనుంది. ఈ సమావేశానికైనా అధికారులు హాజరవుతారో లేదో వేచిచూడాలి. గ్రామీణ ప్రాంతాల్లో అనేక ప్రజా సమస్యలున్నాయి.వాటిపై చర్చించి పరిష్కార దిశగా అడుగులు వేసేందుకు సమావేశం దోహదం కావాల్సి ఉంది.ముఖ్యంగా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయి. అలాగే పడకేసిన పారిశుధ్యం కనిపిస్తోంది. రహదారులు అధ్వాన్నంగా ఉన్న తీరు చర్చకు రావాల్సి ఉంది.

(జీఎంసీకే-జూడా) నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - కడప : ప్రభుత్వ వైద్య కళాశాల జూనియర్ డాక్టర్ అసోసియేషన్ (జీఎంసీకే-జూడా) నూతన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కళాశాల సభ్యులు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సురేఖ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.విజయభాస్కర్ రెడ్డిలను కలిసి నూతనంగా ఎన్నికైనందుకు అభినందించారు.అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ ఎస్.ఖదీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు డాక్టర్ అశ్విని, డాక్టర్ అల్లూరి నిఖిల్ సింగ్ ప్రధాన కార్యదర్శులు డాక్టర్ విష్ణుప్రసాద్, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి. కళాశాలలో సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ప్రిన్సిపాల్ మేడమ్ సానుకూలంగా స్పందించారని, వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేసి జూడా అసోసియేషన్ సభ్యులకు తెలియజేస్తామని చెప్పారు.

మానవత్వం చాటుకున్న ముక్కా ఫౌండేషన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గంలోని చిట్వేల్ మండలం తిమ్మాయపాలెం గ్రామపంచాయితీలోని గట్టుమీదపల్లె కు చెందిన అద్దంకి రాజయ్య కుమారుడు సురేష్ కు గుండె,లివరు,కిడ్నీ అనారోగ్య సమస్యలతో మరో పక్క ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతున్న విషయాన్ని స్థానిక ముక్కారూపానందరెడ్డి అబిమానులు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి దృష్టికి తీసుకుపోవడంతో మానవతా దృక్పథంతో స్పందించి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా మంగళవారం భాదితునికి మెరుగైన వైద్యం కోసం వరలక్ష్మి 25 వేల రూపాయలు నగదు అందజేసి సహకరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల్లో ఇచ్చిన హామీలకు ప్రణాళిక సిద్ధం

తెలుగు తమ్ముళ్లకు సూచించిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్

విశాలాంధ్ర- సిద్ధవటం : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను సిద్ధవటం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ను మర్యాదపూర్వంగా సోమవారం సాయంత్రం ఉండవల్లి పార్టీ కార్యాలయంలో కలిశామని పార్టీ అధ్యక్షుడు జ్యోతి మోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచుపల్లి ఖాదర్ బంగ్లా పెన్నా నదిపై వంతెన పనులు నిర్మాణం చేపట్టాలని యువ గలంలో ఇచ్చిన హామీ మేరకు మండల ప్రజల చిరకాలకు కోరిక నెరవేర్చాలని రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై 100 రోజుల్లో ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇతర సమస్యలపై కొన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు సిద్ధవటం టిడిపి మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు పిచ్చి రెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇన్నాళ్లకు కళ్ళు తెరిచిన విజిలెన్స్ అధికారులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ , మండల వ్యవసాయ అధికారుల ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారన్న సమాచారం తెలుసుకొని షాపులు మూత వేసి యజమానులు పరారయ్యారు. తనిఖీలకు సహకరించనందుకు నాలుగు ఎరువుల దుకాణాలను తిరుపతి విజిలెన్స్ వ్యవసాయ శాఖ అధికారులు సీజ్ చేశారు. లక్షల రూపాయలు విలువ చేసే అనుమతి లేని ఎరువులు మందులు అమ్మకాలు జరిగినట్లు సమాచారం.ఇప్పటికైనా అధికారులు కల్తీ ఎరువులను కల్తీ మందులను కల్తీ విత్తనాలను నియంత్రించి నాణ్యమైన ఎరువులు రైతులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

భార్య హత్య కేసులో భర్త అరెస్టు

వివరాలను వెల్లడించిన డీఎస్పీ

విశాలాంధ్ర-మదనపల్లి: భార్య హత్య కేసులో నిందితుడైన భర్తను మంగళవారం మదనపల్లె రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో నిందితున్ని అరెస్టు చూపించారు. డిఎస్పి ప్రసాద్ రెడ్డి కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. పలమనేరు పట్టణానికి చెందిన గణపతి అలియాస్ వెంకటేష్ తొమ్మిదేళ్ల క్రితం పెనుమూరు కార్తికేయపురం కు చెందిన భారతి(26) ని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు. గణపతి కూలి పనులు చేస్తుండగా భారతి పలమనేరులో పూలు అమ్ముతూ కుటుంబాన్ని పోషించుకునేవారు. ఈ క్రమంలో చెడు వ్యసనాలకు బానిసైన గణపతి భార్యపై అనుమానం పెంచుకొని భార్యని నమ్మించి నిమ్మనపల్లి సమీపంలోని దివిటి వారిపల్లె సమీపంలోని వ్యవసాయ పొలాల వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఆవేశానికి గురైన గణపతి తన వెంట తెచ్చుకున్న కత్తితో భార్య గొంతు కోసి హత్య చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు కోసం గాలింపు చేపట్టారు. మంగళవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ వద్ద నిందితుడు గణపతిని అదుపులోకి తీసుకుని విచారించడంతో తానే భార్య భారతిని హత్య చేసినట్లు నేరం ఒప్పుకోవడంతో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. నిందుతున్ని అరెస్టు చేయడంలో ప్రతిభ కనబర్చినసిఐ సద్గురుడు,ఎస్సై లోకేష్ రెడ్డి, కానిస్టేబుళ్లను డిఎస్పి అభినందించారు.

రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పియంఎస్ యంఏ

విశాలాంధ్ర- పీలేరు : ప్రతి నెల 9న జరిగే పియంఎస్ యంఏ రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధాన మంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని డాక్టర్ లు కార్తీక్ కుమార్, సతీష్ కుమార్, శైలజ (ఆయుష్)ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీలకి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రక్త హీనత రాకుండా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శైలజ (ఆయుష్), సీహెచ్ఓ జయలక్ష్మి, హెచ్ ఈ ఉషారాణి, సూపెర్వైసోర్, రమాదేవి చిన్నప్ప ,సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలకూ తల్లికి వందనం వర్తింపచేయాలి

విశాలాంధ్ర-మదనపల్లి: ప్రైవేటు పాఠశాలల్లో చదివే పిల్లలకు సైతం తల్లికి వందనం కార్యక్రమాన్ని వర్తింపచేయాలని మదనపల్లె విజయభారతి విద్యాసంస్థ కరస్పాండెంట్ డాక్టర్ సేతు కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం కడపలో (రాయలసీమ జిల్లాల) పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన కె. సామ్యూల్ కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. డాక్టర్ సేతు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లోను పేద, మధ్య తరగతికి చెందిన విద్యార్థులే చదువుతున్నట్లు శామ్యూల్ దృష్టికి తీసుకెళ్లారు. అక్కడి విద్యార్థులకు కూడా తల్లికి వందనం కార్యక్రమం వర్తింపచేయడం వల్ల తల్లిదండ్రులకు భారం తగ్గి పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. స్పందించిన ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శామ్యూల్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతానన్నారు.

ఉచిత ఇసుక విధానం హామీని నెరవేర్చిన సీఎం

విశాలాంధ్ర-పీలేరు : సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన ఉచిత ఇసుక విధానం హామీని నెరవేర్చారని బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏ బలరాం అన్నారు.నూతన ఇసుక పాలసీ అమలు చేసి,నిర్మాణ రంగానికి లబ్ధి చేకూర్చిన గౌరవ ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేసిన బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు,ఈ సందర్భంగా స్థానిక పీలేరు మార్కెట్ యార్డ్ వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించిన, అనంతరం ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏ బలరాం మాట్లాడుతూ చంద్రబాబు నెల రోజుల్లోనే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయడంపై ఉమ్మడి జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు ఉచిత ఇసుక విధానంతో 40 లక్షల మంది కార్మికుల జీవితాలు మారుతాయి అన్ని,సామాన్య ప్రజలకు భారీ ఊరట లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ అలీ బేగ్, రసూల్, ఎన్టీఆర్ నఫీస్, రమణయ్య, మహబూబాషా, షణ్ముగం,రామయ్య, వెంకటరమణ, కృష్ణ, మునిరత్నం, జయరాం నాయుడు, సయ్యద్, లక్ష్మయ్య, ఎజాస్,పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో దేశభక్తి, ధైర్య సాహసాలు పెంపొందించడమే లక్ష్యం

- స్టేట్ ట్రైనింగ్ కమిషనర్ ఉమాదేవి వెల్లడి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విద్యార్థులలో క్రమశిక్షణ దేశభక్తి అంకితభావం ధైర్య సాహసాలు పెంపొందించడమే స్కౌట్స్ అండ్ గైడ్స్ ముఖ్య ఉద్దేశమని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ట్రైనింగ్ కమిషనర్ రాయలసీమ జోన్ ఇంచార్జ్ ఉమాదేవి తెలిపారు. స్టేట్ సెక్రటరీ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం రాయచోటిలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఏపీ మోడల్ స్కూల్ తో పాటు అన్ని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ తప్పని సరిగా ఏర్పాటు చేయాలన్నారు. స్కౌట్స్ శిక్షణ ద్వారా విద్యార్థులలో శారీరిక దారుఢ్యంతోపాటు మానసిక వికాసం అలబడుతుందన్నారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు, ఉన్నత విలువలు సమకూరతాయన్నారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యా యులు స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ఏర్పాటుకై తమ పాఠశాల తరఫున మొదట 381 రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించా లన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా యూనిట్లను ఏర్పాటు చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. తమ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులలో ఒకరిని స్కౌట్స్ మాస్టర్ గా, మరొకరిని గైడ్స్ కెప్టెన్ గా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నియమించుకోవచ్చున్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ కలవారికి జీవో నెంబర్ 27 ప్రకారం విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. అనంతరం సంబేపల్లి, రామాపురం మండలాల కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లోని భారత్ గైడ్స్ యూనిట్లను తనిఖీ చేసి స్కౌట్స్ అండ్ గైడ్స్ అభివృద్ధికి చేపట్టవలసిన కార్యకలాపాల గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాధా, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, గైడ్ కెప్టెన్లు రమీజా, పుష్పాంజలి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలో విద్య రంగంలో రాణించాలి :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లి: మైనారిటీ విద్యా రంగంలో రాణించాలని ఎమ్మెల్యే షాజహాన్ భాషా అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక మున్సిపల్ అవుతూ ఉన్నత పాఠశాలలో జరిగిన స్టూడెంట్ కిడ్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఎమ్మెల్యే షాజహాన్ భాషా అన్నారు మంగళవారం ఉదయం స్థానిక మున్సిపల్ అవుతూ ఉన్నత పాఠశాలలో జరిగిన స్టూడెంట్ కిడ్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ముందుకెళ్లాలన్నారు ముస్లిం మైనారిటీలు మరియు ఉర్దూ భాషాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలిపారు

ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట

తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి

విశాలాంధ్ర-బి.కొత్తకోట: ఏపీ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జ్ దాసిరపల్లి జయచంద్ర రెడ్డి అన్నారు. ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించిందని వివరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు అధికారంలోకి వచ్చి నెల రోజులలోపే అమలులోకి తెచ్చారన్నారు. ఇసుక మాఫియా తో జగన్ వేలకోట్ల రూపాయలని కొల్లగొట్టారన్నారు. ఫ్రీ శ్యాండ్ పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేయడం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తున్నారనీ అని తెలిపారు. వైసీపీ నేతలు మింగిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇల్లు కట్టచ్చు అంటే వారి అవినీతి ఏ స్థాయిలో ఉందో ప్రజలందరూ అర్థం చేసుకోవాలన్నారు. ఇవన్నీటికి చెక్ పెట్టి తెదేపా ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమలులోకి తెచ్చిపేదలకు సొంత ఇంటికల నెరవేరుటకు కృషి చేస్తున్నార న్నారు.

శాఖాహార సద్భావన యాత్ర

విశాలాంధ్ర- పీలేరు : కొటాల జేతవనం పిరమిడ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పీలేరు నందు శాఖాహార ర్యాలీ శ్రీ బ్రహ్మర్షి పితామహ పత్రి మహారాజ్ ఆశీస్సులతో సుమారు 800 మంది పిరమిడ్ మాస్టర్లు పాల్గొని శాఖాహారం యొక్క విశిష్టతను, విలువలను ప్రజలకు తెలియజేశారు. ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం మానవుని ఆహారం పూర్తి శాకాహారమేనని, ఆదిమానవుల కాలంలో ఆహారం పట్ల అవగాహన లేని సమయంలో అన్ని జీవులను చంపి తినడం తప్ప నాగరికత వచ్చిన ప్రపంచానికి మనం ముఖ్యంగా మన భారతదేశంలో ఆధ్యాత్మిక సంపద, సనాతన సంపద తెలిపిన ఒకే ఒక్క మాట మానవుని ఆహారం శాఖాహార మాత్రమేనని, కానీ మనం విదేశీయుల ప్రలోభాలకు లొంగి జంతురుచులు మరిగి మాంసభక్షణ మొదలుపెట్టి ఆ జీవులన్నీ మనకోసమే పుట్టాయని ఒక అపోహలో జీవిస్తున్న వారికి పత్రీజీ గారు మనందరం శాఖాహారులమేనని, శాఖాహారమే తినాలి అనే ప్రబోధాన్ని పిరమిడ్ మాస్టర్స్ ఆధ్వర్యంలో వివరించారు. అమరోత్సవంలో భాగంగాపీలేరులో శాఖాహార ర్యాలీ నిర్వహించడం జరిగిందని చెప్పారు ముఖ్య కారకుడు మాస్టర్ ప్రభాకర్,పలమనేరు బాలాజీ, సంగీతంలో పిప్పళ్ళ ప్రసాదరావు, గణేష్ రాయచోటి, సతీష్ చింతామణి, కందుకూరు అనంతపురం కర్నూలు జిల్లాల నుండి అనేకమంది మాస్టర్స్ పాల్గొన్నారు.

ఆరోగ్య పరీక్షలతో తల్లి బిడ్డ క్షేమం

విశాలాంధ్ర- పీలేరు :-సురక్షిత మాతృత్వం కోసం ప్రతి గర్భిణి స్త్రీ నిర్దేశించిన రోజుల్లో ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి చేయించుకోవడమే కాకుండా ఆరోగ్య మెలకువలు విధిగా పాటించాలని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ గర్భిణి స్త్రీలకు హితవు పలికారు.పిహెచ్ సి తలుపులలో పియంయన్‌యంఏ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గర్భిణీ స్త్రీలకు చంద్రశేఖర్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యకర సంతతి కోసం, నేడు ప్రాథమిక ఆరోగ్య సేవల్లో భాగంగా ప్రభుత్వం అందించే అన్ని రకాల ఆరోగ్య పథకాలు, మెరుగైన ఆరోగ్య సేవలు,ప్రతి గర్భిణి సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన సంతతిని సమాజానికి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు కుసుమ,ఏ.యన్.యం.లు నాగవేణి, ఫామున్నిసా, సిహెచ్ ఓ. కుముద, లావణ్య,ఆశా కార్యకర్తలు గర్భిణిస్త్రీలు, పాల్గొన్నారు.

పురపాలక సమస్యలపై పరిశీలన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం రాయచోటి పురపాలక పరిధిలో మున్సిపల్ కమీషనర్ వాసుబాబు తో కలిసి మంత్రి సోదరుడు మండిపల్లి రాహుల్ కుమార్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంగళవారం పలు వార్డులలో పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలపట్ల ఆరా తీశారు. పైప్ లైన్ లీకేజ్, మురుగుకాలువలు, పూడిక తీత, శానిటేషన్ సమస్యల పరిశీలించారు. 16వ వార్డు దేవందిన్నెపల్లెలో త్రాగునీటి సమస్య పై స్థానికుల కోరిక మేరకు శాశ్విత పరిష్కరణ కొరకు అదేశాలు ఇచ్చారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల ప్రకారం పట్టణ అభివృద్ధి కొరకు సమస్యలను గుర్తించి అవసరమయ్యే అన్ని సహాయ సహకార చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. చెత్త ఖాళీ ప్రదేశాలలో, మురుగు కాలువల్లో, రోడ్లపై పడేయకుండా మున్సిపల్ వాహనాలకు సహకరించాలని కమిషనర్ వాసుబాబు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ ఐ మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

స్టాఫ్ డయేరియాపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో స్టాప్ డయేరియా కార్యక్రమంపై మంగళవారం పార్నపల్లి రోడ్ లో ఉన్న జయమ్మ కాంప్లెక్స్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనరు రమణా రెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత త్రాగునీరు తినే తిండి పదార్థములు వాటిపైన తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ వర్షాకాల సీజన్లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటే మనం సీజనల్ వ్యాధుల నుండి కాపాడుకోగలము అవి రాకుండా ఏమేమి జాగ్రత్తలు తీసుకుని వలెను వాటి గురించి క్లుప్తంగా వివరించామన్నారు. చుట్టుపక్కల చిరు వ్యాపారస్తులకు,చిన్న చిన్న హోటల్ యజమానులకు తెలియజేసి వారందరూ కూడా ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించామన్నారు. ఈ నెలా ఖరు వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ టీ. మురళీధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ గది బహిరంగ వేలం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ముద్దనూరు రోడ్డులోని పాత మున్సిపల్ కార్యాలయం ముందు భాగాన ఉన్న పురపాలిక గదిని (కింది అంతస్తు) బహిరంగ వేలం ద్వారా బాడుగకు ఇవ్వడం జరుగుతుందని కమీషనర్ రామకృష్ణ తెలిపారు. ఈ నెల 11వ తేదీన ఉదయం 11గంటలకు కడప రోడ్డులోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో గల నూతన మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. గదికి సంబందించి రూ.1350ను ప్రతిపాదిత బాడుగగా నిర్ణయించడం జరిగిందన్నారు. రూ.5వేలు గుడ్‌విల్ కింద చెల్లించాలని ఈ మొత్తం వాపసు ఇవ్వబడదని ఆయన స్పష్టం చేశారు. గది బాడుగకు జీఎస్టీ అదనమని వేలంపాటలో పాల్గొనదలచిన వారు ప్రవేశ రుసుం కింద రూ.1000 చెల్లించాల్సి ఉందని కమీషనర్ వివరించారు.

విద్యార్థులకు ఉచిత ఫిజియోథెరపీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని భవిత కేంద్రంలో ప్రతి మంగళవారం ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ శిబిరంలో 6 నుంచి 18 ఏళ్ల వయసు ఉన్న దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ చేయబడునని శారీరక, మానసిక వైకల్యంతో పాటు చెవిటి, మూగ,అంధ వైకల్యం కలిగిన వారికి ఈ సేవలు ఉంటాయని వివరించారు. పాఠశాలలో పేరు నమోదు చేసుకున్న వారికి ఎస్కార్ట్, ట్రాన్స్‌పోర్టు, రీడింగ్ అలవెన్సులతో పాటు ఇతరత్రా సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శివప్రసాద్, డా.పి.సతీష్‌కుమార్‌రెడ్డి, ఐఈఆర్పీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సమావేశానికి హాజరవుతున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం :మండల ప్రజా సమస్యలపైన రేపు జరగబోయే మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10,30) సర్వసభ్య సమావేశానికి మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ హాజరవుతారని మండల అభివృద్ధి అధికారి శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించి పరీక్షలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు,ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. శాంతి కళ పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పిసి పిఎన్ డిటి యాక్ట్ గురించి సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్.శాంతి కళ మాట్లాడుతూ ప్రైవేట్ స్కాన్ సెంటర్ నందు ధారణ చెబుతున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రైవేట్ స్కాన్ సెంటర్ వారు ఎవరైనా లింగ నిర్ధారణ చెబితే స్కాన్ సెంటర్ సీట్ చేసి 50 వేల జరిమానాలతో పాటు జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. స్కాన్ సెంటర్ కు వచ్చిన ప్రతి గర్భవతిని ఆన్ లైన్ నందు ఫామ్ నింపి రిజిస్టర్, రికార్డులు నిర్వహించాలన్నారు. అవన్నీ సక్రమంగా లేకపోయినా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆడబిడ్డైనా, మగ బిడ్డ అయినా ఒకటే అని అవగాహన కల్పించాలని

తెలిపారు. అలాగే అబార్షన్ జరగాకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జమ్మలమడుగు సిడిపిఓ రాజేశ్వరి దేవి, ముద్దనూరు సిఐ దస్తగిరి,ఎన్జీవో సుబ్బారెడ్డి, రూరల్ ఎస్సై,సిఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక విధానంతో పేదలకు ప్రయోజనం :జగదీష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అమలులోకి తెచ్చిన ఉచిత ఇసుక విధానం ద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు ప్రయోజనం చేకూరుతుండడం హర్షణీయమని ఎన్డీఏ కూటమి నేత శిరిగిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జీఓ 43 ద్వారా ఈ ఉచిత ఇసుక విధానానికి శ్రీకారం చుట్టడం వల్ల నిర్మాణ రంగం ఊపందుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక ధర అమాంతం పెంచి సామాన్యులపై ఆర్థిక భారాన్ని మోపిన విషయాన్ని జగదీష్ గుర్తుచేశారు. వైకాపా ప్రజాప్రతినిధులు అక్రమ ఇసుక రవాణా ద్వారా రూ.కోట్లు ఆర్జించారని ఆయన దుయ్యబట్టారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఉండబోదన్నారు. ఉచిత ఇసుక వల్ల పేదల సొంతింటి కల నెరవేరుతుందని అలాగే భవన నిర్మాణాలు ఊపందుకోనున్నాయని జగదీష్ వివరించారు. పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.

పాఠశాల సమస్యలను పరిష్కరించండి

జిల్లా అధికారులకు దృష్టికిపుట్ట సుధాకర్ యాదవ్

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ప్రతి పాఠశాలలో సమస్యలు పరిష్కరించి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ ఆ పాఠశాలకు రావడంతో ఉపాధ్యాయుల కొరత ఉందని ప్రతి పాఠశాలపై అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా పరిషత్ సమా వేశంలో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పాఠశాల సమస్య లను జిల్లా డీఈవో అనురాధ వారి తీసుకెళ్లారు. మండలంలో ఉన్న పాఠశాలలో సమస్యలను పరిష్కరించే విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించద్దని ప్రభుత్వం పాఠశాల పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ఈ మండలజిల్లా కలెక్టర్ దృష్టికి తెలిపారు మండల వ్యాప్తంగా ఉన్న జిల్లా పరిషత్ త్ ఉన్నత పాఠశాల సమస్యలు పరిష్కరించే విధంగా దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్‌కు తెలిపారు. వెంటనే డిఇఓ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరిస్తామని స్థానిక జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ కాలేజీ సిబ్బంది కొరత లేకుండా సమస్యలను పరిష్కరిస్తే ప్రతి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఆమె తెలిపారు త్వరలో సమస్యలను ఎమ్మెల్యేకు తెలిపారు.

రాయలసీమ పొలికేకకు తరలిరండి: డాక్టర్ కుంచం

విశాలాంధ్ర-పులివెందుల: ఈ నెల 27వ తేదీన అనంతపురం నగరంలో నిర్వహించనున్న రాయలసీమ పొలికేక సదస్సుకు ప్రజలు భారీగా తరలిరావాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాయలసీమ రాష్ట్రం కోసం మరో మారి ఉద్యమానికి శ్రీకారం చుట్టానన్నారు. 27వ తేదీ ఉదయం 11నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సభ ఉంటుందన్నారు. ప్రస్తుత పాలకులు రాజధానిని విజయవాడను ఖరారు చేస్తుంటే నోరు మెదపని రాయలసీమ నాయకులు సీమకు వెన్నుపోటు పొడిచారన్నారు. అప్పటి యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, అప్పటి మంత్రులు నోరు మెదపకపోవడం వల్లనే రాష్ట్రం రెండుముక్కలైందన్నారు.ఆ నాడే రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసి ఉంటే బాగుండేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సీమ నాయకులు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించాల్సి ఉన్నారు. లేదంటే చరిత్రహీనులుగా మిగిలిపోతారని కుంచం హెచ్చరించారు. రాయలసీమ సమగ్రా భివృద్ధికి ప్రత్యేక రాష్ట్రమే శరణమన్నారు. ప్రత్యేక రాయలసీమ రాకుంటే భావితరాల వారు మనలను క్షమించరన్నారు. కృష్ణా, తుంగభద్ర, పెన్నానదుల అనుసంధానంతో 36లక్షల ఎకరాల సీమభూమి సాగు చేయడానికి బ్రిటిష్ ఇంజనీర్ సర్‌మెకంజీ1890-1900 మధ్యకాలంలో చేసిన రూపకల్పన ఇంత వరకు ఆచరణకు నోచుకోలేదన్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో 1951లో కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు ప్లానింగ్ కమిషన్ ఆమోదం పొందిందన్నారు. కర్నూలుకు 2.5లక్షల ఎకరాలు, కడపకు 4.0లక్షల ఎకరాలు చిత్తూరుకు 70వేల ఎకరాలు, చెంగల్పట్టు ప్రాంతానికి 10లక్షల ఎకరాలకు నీరందించేలా రూపొందించిన వినయాన్ని కుంచం గుర్తుచేశారు. 1937లో శ్రీబాగ్ ఒడంబడి కింద కృష్ణా, పెన్నా,తుంగభద్ర నీటిపై హక్కులు హుళక్కయాయని తెలిపారు. 1954లో తుంగభద్ర ప్రాజెక్టు నుంచి 20శాతం సాగునీరు 80శాతం విద్యుత్‌శక్తి, ఆంధ్రప్రదేశ్‌కు కర్నాటక రాష్ట్రానికి 80శాతం నీరు 20శాతం విద్యుచ్ఛక్తి, పంపిణీలో రాయలసీమ తీవ్రంగా నష్టపోయిందన్నారు. చివరికి బళ్లారిని కూడా పోగొట్టుకోవాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా రాయలసీమ వాసులు మేల్కొనాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరానికి తాను ప్రత్యేక రాయలసీమ ఉద్యమాన్ని చేపట్టానన్నారు.ఈ క్రమంలో ఈనెల 27న అనంతపురంలో నిర్వహించే పొలికేకకు ప్రజలు తండోపతండాలుగా తరలిరావాలనివిజ్ఞప్తిచేశారు.

దోమల నివారణకు ఏసీఎమ్ పిచికారి

విశాలాంధ్ర-పులివెందుల: వేముల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయములో దోమల నివారణ కోసం ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేసినట్టు సబ్ - యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. ఆయన మట్లాడుతూ హాస్టల్

సెలవులు పూర్తి చేసుకొని పునః ప్రారంభించడంతో ముందుస్తు జాగ్రత్త చర్యలుగా జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేశామన్నారు. ఈ ఆల్ఫాసైపర్ మిత్రిన్ 10 నుండి 12 వారాల వరకు దాని పని సామర్థ్యం కలిగి ఉంటుందన్నారు.స్ప్రేయింగ్ చేసిన ప్రదేశంలో దోమ వాలితే నిముషాల్లో చనిపోతుందని సిద్దయ్య తెలిపారు.ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ శారదా. ఏ.ఎన్.యం. వసుంధర పాల్గొన్నారు.

అయేషా సుల్తాన్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్షిత మంత్రిత్వ అభియాన్

(విశాలాంధ్ర -కడప : ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని 11 సచివాలయంలో ఉన్న సిబ్బంది గర్భిణీ స్త్రీలను 30 మందిని స్క్రీనింగ్ చేశారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వి. మల్లేసు సార్ విజిట్ చేసి ప్రధాన మంత్రి సురక్షిత మంత్రిత్వ అభియాన్ ప్రతి గర్భవతి మొదటి గర్భం బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేసుకోవాలయాను అని తెలియజేసారు. జననీ సురక్ష యోజన, గురించి, జెఎస్ఎస్‌కె తెలియజేసారు. 2,వ త్రైమాసికం మరియు 3 త్రైమాసికం లో ఉన్న ప్రతి గర్భిణీ స్త్రీలను అన్ని పరీక్షలు చేసి వైద్య సేవలు అందించబడును. హిమోగ్లోబిన్ పరీక్షలు, బ్లడ్ షుగర్ పరీక్షలు, బ్లడ్ గ్రూపుంగ్, వి. డి. ఆర్. ఎల్.. హెచ్. ఐ. వి, హెచ్. బి. యస్. ఏ. జి. పరీక్షలు ఎత్తు బరువు యూరిన్ ఐరన్ టాబ్లెట్స్ ప్రముఖత ఆకుకూరలు గుడ్డులు, సమతుల (బాలన్స్ డైట్) కిల్కరి అప్ డాక్టర్ అనిత అసలహాలు తెలియజేసారు డాక్టర్ అయేషా సుల్తాన్ మాట్లాడుతూ 2016 నుండి పీఎంఎస్ఎంఎ ప్రారంభం చేశారు మన్కికి బాత్ జులై 2016 మాత శిశు మరణాలు రేటు నియంత్రణ కోసం గర్భిణీ స్త్రీలకు సరైన పోషణ ఆహారాలు అందలి గర్భిణీ స్త్రీ లందరికి సమగ్రమైన, నాణ్య మైన ప్రసవంతరం సంరక్షణ అందించి వలయును తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓఎస్ స్వర్ణలత, మహిత, మౌలిక,

హెల్త్ అసిస్టెంట్, సంతమ్మ, సుజాత, ఎంసీపీ కార్డు ప్రముఖత్య వివరించారు.ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం. ఆశ నోడల్ ఆఫీసర్, ఈ. అరుణకుమారి. సూపెర్వైసోర్, బి. కృష్ణ ప్రియ. ల్యాబ్ టెక్నీషియన్. దుర్గ ప్రసాద్, స్టాఫ్ నర్స్, సుప్రజ, ఫార్మసీ ఆఫీసర్, కేశవయ్య, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి మంత్రుల హామీ: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంత సమస్యల పరిష్కారానికి మంత్రులు స్పష్టమైన హామీనిచ్చినట్లు పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి పేర్కొన్నారు. ఆ మేరకు ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ,పశుసంవర్ధక,పాడి పరిశ్రమల, మార్కెటింగ్, సహకార, మత్స్యకారు శాఖ,మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌లను కలుసుకుని సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం మంత్రులుసానుకూలంగా స్పందించారన్నారు.పరిష్కారం కూడా ఆలస్యం లేకుండా త్వరితగతిన అందిస్తామని వారు భరోసా ఇచ్చారన్నారు.పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి సమస్యకు పరిష్కారం అందించేందుకు కృషి చేస్తానన్నారు. మంత్రులు సానుకూల స్పందన పట్ల సంతోషంగా ఉందన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో కలిశారు. ప్రొద్దుటూరులోని జిల్లా ఆసుపత్రి నందు వైద్యులు, నర్సుల కొరత మరియు కార్పొరేట్ ఆసుపత్రికి అనుగుణంగా జిల్లా ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని కోరారు. ప్రధానంగా ఎన్నికల హామీలో భాగంగా ప్రొద్దుటూరుకు మెడికల్ కాలేజిని తీసుకువస్తామని చెప్పినందుకు త్వరలో ఒక ప్రణాళిక రూపొందించాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి సత్యకుమార్ ప్రొద్దుటూరు ఆసుపత్రిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కడపకు పరిశ్రమలు రావాలి.. యువతకు ఉపాధి కల్పించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడపకు మంచి మంచి పరిశ్రమలు కావాలని పరిశ్రమల వల్ల యువతకు ఉపాధి దొరుకుతుందని తెలుగుదేశం పార్టీ కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ ప్రధాన కార్యదర్శి ఏపీ విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కడప ఎమ్మెల్యే రెడ్డెప్ప గారి మాధవి రెడ్డి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. చంద్రబాబు నాయుడు సిఎం అయ్యాక అనేక పరిశ్రమలు రాష్ట్రానికి తరలిరావడం ఆనందంగా ఉందని అన్నారు. కడప కేంద్రంగా పరిశ్రమను ఏర్పాటు చేయాలని మాధవి రెడ్డి కోరారు.10 నుండి 15 వేల మంది ఉపాధి అవకాశాలు వచ్చేలా యువత కు ఉపాధి కల్పించేలా కడప కు పరిశ్రమలు తీసుకురావాలని మంత్రువర్యులు లోకేష్ ను కోరానని తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

మండలంలో 14 సచివాలయాలు ..పూర్తికాని భవనాలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని 14 సచివాలయాలలో ఇంకా కొన్ని పూర్తిగా రైతు భరోసా కేంద్రాలు వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్లు పూర్తికాక పోవడం నూతన ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఈ ప్రభుత్వమైనా పూర్తి అయితే లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు గత ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనని ప్రతి సచివాలయంలో కొత్త సచివాలయాలు భవనాలు ఏర్పాటు చేసి అందులో రైతుల కొరకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉంచాలని రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు భవనాలను నిర్మాణం కొన్ని నిర్మాణం దశలోనే ఆగిపోవడం తిరిగి ప్రారంభం అయితాయా లేవని ప్రజల్లో చచ్చినంగ మారింది అదేవిధంగా నూతన సచివాలయ భవనాలను పను లను వేగవంతం చేసి కొన్ని భవనాలను ప్రారంభోత్సవానికి అయ్యాయి కొన్ని భవనాలు ఇంకా పనులు కరెంటు సమస్యలో అన్ని ఫర్నిచర్స్ వుడ్ వర్క్ పనులు లోనే ఆగిపోయి ఈ పనులు తిరిగి ఈ ప్రభుత్వం చేపడుతుందా లేదా అనే ప్రజల్లో చర్చినియంగా మారింది సోమిరెడ్డి పల్లె సచివాలయం,రైతు భరోసా కేంద్రాలు సెంటర్లు రేకలకుంట, 2సచివాలయం రైతు భరోసా కేంద్రం సచివాలయం హెల్త్ క్లినిక్ సెంటర్ పూర్తి కాలేదు ముడమాల సచివాలయం పూర్తయిన ఇంకా చలన సిబ్బంది వర్షాకాలంలో అవస్థలు సిబ్బంది దిరసవంచ పూర్తిగా నీ పనులు చౌదరవారిపల్లె, రైతు భరోసా హెల్త్ క్లినిక్ సెంటర్ పలుగురోళ్లపల్లె, పూర్తికాని హెల్త్ క్లినిక్ సెంటర్ రైతు భరోసా కేంద్ర కొన్ని పంచాయతీలలో భవనాలు పూర్తయిన అధికారులు స్వాధీనం పర్చుకోకపోవడం కొన్ని రైతు భరోసా కేంద్రాలు సెంటర్లు కాంట్రాక్టర్ నుండి శోధన పరచుకోకపోవడం అధికారులు పర్మిషన్ ఇవ్వలేదని కాంట్రాక్టర్లు కూడా అధికారులకు అప్పజెప్పడం లేదు. ఈ ప్రభుత్వంలోనైనా ఈ కార్యాలయంలో ప్రజలకు ఉపయోగించుకునే విధంగా పనులు పూర్తి చేస్తారా పూర్తయిన భవనాలను శోధనపరచుకుంటారా వేచి చూడాలిప్రజలు చర్చించుకుంటున్నారు.

ఉచిత ఇసుక పాలసీ జీవో 43ను విడుదల అభినందనీయం

మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నెల రోజు ల్లోనే పేదల కళ నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఉచిత ఇసుక పాలసీ జీఓ 43ను విడుదల చేయడం అభినందనీయం అని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.బచ్చల పుల్లయ్య తెలిపారు. మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇసుకలో 50వేల కోట్లు దోపిడి చేసిందని, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఇసుకలో భారీ కుంభకోణం చేశారని అన్నారు. పట్టణంలోని జగనన్నా కాలనీ నిర్మాణాల పేరుతో కోట్లాది రూపాయల ఇసుకను వైకాపా నాయకులతో కలిసి అధికారులు దోచుకున్నారని, త్వరలో అవినీతి చేసిన అధికారుల మీద చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు చెప్పిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత ఇసుక పాలసీ తీసుకొని వచ్చారని, దీని ద్వారా కేవలం రవాణా, సీనరీ చార్జ్, జీఎస్టీ చెల్లించడం వలన ఇసుక లబ్దిదారులు పొందవచ్చని తెలిపారు. ఉచిత ఇసుక పాలసీ వలన పేదల సొంతింటి కల నెరవేరనుందని, భవననిర్మాణ రంగం ఊపందుకోనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

స్పందించిన బీసీ వెల్ఫేర్ డివిజనల్ అధికారి కృష్ణయ్య

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక బీసీ బాలికల వసతి గృహాన్ని పున: ప్రారంభించాలని 8వ తేదిన స్ధాణిక మండల తహసీల్దార్‌కు ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన బీసీ వెల్ఫేర్ డివిజనల్ అధికారి కృష్ణయ్య ప్రొద్దుటూరు బీసీ బాలికల వసతి గృహ వార్డెన్ గారితో సంప్రదించి మున్సిపల్ గ్రౌండ్ ఆవరణంలో ఉన్న నైట్ షెల్టర్ నందు నూతన వసతి గృహ భవణాన్ని మంగళవారం పరిశీలించారు. అనంతరం ఈ నూతన భవణం విధ్యార్ధులందరికి అందుబాటులో ఉంటుందని అందుకు తగిన మరమ్మత్తులు చేయించి అన్ని రకాల మౌళిక వసతులు కల్పిస్తూనే రోడ్డు భవణాలు మరియు మున్సిపల్ శాఖ నుండి అనుమతులు ఇచ్చే విధంగా స్థానిక ఎమ్మెల్యేతో చర్చించి త్వరలోనే పున: ప్రారంభిస్తామన్నారు. విధ్యార్ధులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తగు జాగ్రత్తలు చేపడుతూనే త్వరలో హాస్టల్‌ను ప్రారంభిస్తామని హామి ఇచ్చారు. ఈ సంధర్భంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుట నాగరాజుతో పాటు, ప్రపోజల్లో ఉన్న హాస్టల్ నూతన వసతి భవణాన్ని పరిశీలిస్తున్న డివిజనల్ అధికారి కృష్ణయ్య, వార్డెన్ సత్యవతి, కుమార్‌లు పాల్గొన్నారు.

తాగు నీటి పైపులైన్ మరమ్మత్తులు

(విశాలాంధ్ర- సుండుపల్లె : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో సుండుపల్లెకు తాగు నీటిని అందించే పైపులు పాడైపోవడంతో మంగళవారం మరమ్మత్తులు చేసినట్లు ఈవోపిఆర్డి సురేష్ బాబు తెలిపారు.బహుదా నది నుండి మండల కేంద్రంలోని పలు వీధులకు తాగునీటిని సరఫరా చేసే పైప్ లైన్ కు మరమ్మత్తులు చేసి నేటి సరఫరా చేసామన్నారు. పంచాయతీలో ఏమైనా పారిశుద్ధ్య, తాగునీటి సమస్యలు ఉంటే వెంటనే పంచాయతీ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.నిరు వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు, పంచాయతీ సహాయకులు పాల్గొన్నారు.

మునిసిపల్ కబ్జా స్థలాలను స్వాధీన పరుచుకోవాలి :సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర - జమ్మల మడుగు : గత వైసిపి ప్రభుత్వంలో కబ్జా గురైనటువంటి మున్సి పల్ స్థలాలను వెంటనే మున్సి పల్ అధికారుల స్వాధీనపరుచుకోవాలని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళ వారం నాడు విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలని కబ్జా గురయ్యాయని అన్నారు. పెద్దపసుపుల రోడ్డు, ముద్దనూరు రోడ్డు, పాత బస్టాండ్ సర్కిల్ నందు మార్కెట్లలో వివిధ ప్రాంతాలలో ఉన్న మున్సిపల్ స్థలాలన్నీ కబ్జా గుర్త్రెయ్యాయని వాటిని వెంటనే మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని పేర్కొన్నారు. ఆ స్థలాలలో నిర్మించిన అక్రమ కట్టడాలన్నీ తొలగించి ఆ కట్టడాలు కట్టిన కబ్జాదారుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయించే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు.గతంలో ఉన్న అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని ఈ కబ్జాదారులు కబ్జా చేసి వ్యాపార నిమిత్తమై కొన్ని ప్రాంతాల్లో నివాసం ఏర్పరచుకొని మున్సిపాలిటీకి వస్తున్నటువంటి ఆదాయాన్ని గండి కొట్టి పరిస్థితి ఏర్పడింది అని అన్నారు.గతంలో ఈ కబ్జాలకు సహకరించేటువంటి అధికారుల పైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.సమావేశంలో సిపిఐ ఏఐటీయూసీ నాయకులు రాంప్రసాద్ నాగేంద్ర భాష ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపి 76వ ఆవిర్భావం దినోత్సవం సంధర్భంగా శోభయాత్ర

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జాతీయ విధ్యార్ధి దినోత్సవం మరియు 76వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా అఖిల భారతీయ విధ్యార్ధి పరిషత్(ఏబీవీపీ) కడప జిల్లా ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు నగరంలో శోభయాత్ర నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున మాట్లాడుతూ జాతీయ పునర్నిర్మాణమే ధ్యేయంగా స్వామి వివేకానంద చెప్పినటువంటి మాటలే బాటగా 'విద్య జీవితం కోసం జీవితం దేశం కోసం' అంటూ గత 75సంవత్సరాలుగా ఈ దేశంలోని విధ్యార్ధిలోకాన్ని ఏబీవీపీ అనే నాలుగు అక్షరాలు జాతీయ భావాలు కలిగినటువంటి విధ్యార్ధులను తయారు చేస్తూ 1949జూలై 9న ఢిల్లీలో ప్రారంభమైన అఖిల భారతీయ విధార్ధి పరిషత్ భారత్ మాతాకి జై నినాదమే నిత్య ప్రేరణ అన్నారు. విధ్యార్ధులకు ఏ సమస్య వచ్చినా తనదైన శైలిలో నిర్మాణాత్మక ఉద్యమాలు మరియు ఆందోళనాత్మక ఉద్యమాలు నిర్వహించి విధ్యార్ధుల శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తున్న దేశంలోనే అతిపెద్ద విధ్యార్ధి సంస్థ ఏబీవీపి జాతీయ సమస్యలపై, విద్యారంగ సమస్యలపై, ప్రకృతి వైపరిత్యాల సమయంలోను కరోనా ఆపద సమయంలోనూ కరోనా ఆపద సమయంలోనూ ఎప్పటికప్పుడు విధ్యార్ధి పరిషత్ కార్యకర్తలుగా మేమున్నామంటూ ఈ భరతమాత దాన్య సంకలాలు తెంచడానికై క్షణం క్షణం మా భరతమాతకే సమర్పణం అంటూ విధ్యార్ధులు ఎగసిపడే కాకడాలలా 1991 సంవత్సరంలో కాశ్మీర్ సమస్యపై ఉగ్రవాదులకు వ్యతిరేకంగా వేలాది మంది విధ్యార్ధులతో ఛలో కాశ్మీర్‌ను నిర్వహించి జాతీయ జెండాను సగర్భంగా ఎగరవేసింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ప్రొద్దుటూరు భాగ్ కన్వీనర్ శరణ్‌కుమార్, నగర కార్యదర్శి శివ నారాయణ, హాస్టల్ కన్వీనర్ శ్రవన్, సోషల్ మీడియా కన్వీనర్ సోహైల్, యస్‌యఫ్‌యస్ కన్వీనర్ వెంకటేష్, మహేష్‌బాబు, సంతోష్, అభినయ్, విధ్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.